# బీఆర్‌ఎస్‌లోనే కార్యకర్తలకు మంచి గుర్తింపు

- గ్రామాల్లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్
- అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నరు
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి




బైండ్ల కులస్తులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 29 : బీఆర్‌ఆర్ పార్టీలో కార్యకర్తలకు ఇస్తున్న గౌరవం, పార్టీ చేస్తున్న అభివృద్ధికి గ్రామాల్లోని కాంగ్రెస్ ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి వలసల పర్వం ప్రారంభమైందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉందనేది ప్రతి కార్యకర్త తెలుసుకున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాలకు గ్రామాలే కాంగ్రెస్ పార్టీలో ఖాళీ అవుతున్నాయన్నారు. గత నాలుగు రోజులుగా తెలకపల్లి, బిజినేపల్లి, తాడూరు, నాగర్‌కర్నూల్ మండలాలకు చెందిన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీ నాయకులు భారీ ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని బైండ్ల కులస్తులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. బైండ్ల సంక్షేమ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పరశురాం, కోశాధికారి మహేశ్, సలహాదారులు కృష్ణయ్యల ఆధ్వర్యంలో భారీగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరినడంతో వారికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందినసాయిబాబు, శివ, సదానందం, తిరుపతయ్య, లక్ష్మయ్య, పరశురాములు, వెంకటయ్యలతోపాటు దాదాపు 30 మంది బైండ్ల కులస్తులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏపార్టీకి సపోర్టు చేసినా చేసిందేమిలేదని, బీఆర్‌ఎస్ పార్టీలో కార్యకర్తలకు ఇస్తున్న గౌరవం, గుర్తింపుకు, పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

### సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది: మర్రి జమున

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 29 : బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫథకాలు బీఆర్‌ఎస్ గెలుపునకు నాంది అని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పలువార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో తిరుగుతున్నప్పుడు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ వంటి ఇలా ఎన్నో పథకాలు ప్రతిఒక్క ఇంటికి చేరాయన్నారు. తెలంగాణలోని బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్‌చైర్మన్ బాబురావుతో పాటు ఆయా కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి సతీమణి మర్రి జమున ..

### మహిళల మద్దతు

బిజినేపల్లి, అక్టోబర్ 29 : మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి త్వరలో జరిగే ఎన్నికల కోసం మద్దతు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రిని వారు కలిశారు. గ్రామానికి చెందిన సుమారు 55 మంది మహిళలు ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ సుమలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మరోసారి గెలుపును ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలిపారు. కాగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గోవింద్ పాల్గొన్నారు.

## గువ్వలకు బాసటగా నిలుస్తున్న దివ్యాంగులు, ప్రైవేట్ టీచర్లు



నామినేషన్‌కు డబ్బులను అందజేస్తున్న దివ్యాంగులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 29 : శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా విప్ గువ్వల బాలరాజు తన ప్రచారాన్ని ప్రారంభించి ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు సవాల్ గా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి దివ్యాంగులు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామని బహిరంగంగా ప్రకటించారు. విరాళాలను సేకరించి రూ.11,027 నామినేషన్ డిపాజిట్‌కు విప్‌కు అందజేశారు. అ నంతరం జాతీయ దివ్యాంగుల సంఘం జిల్లా అ ధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడారు. తమకు రూ.3వేల నుంచి రూ.4వేల పింఛన్ పెంచి వెలుగులు నింపారన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయుల మద్దతును ప్రకటించారు.

### ఆక్రమ మద్యం స్వాధీనం

తెలకపల్లి, అక్టోబర్ 29 : మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వసురాం నాయక్ తెలిపారు. పెద్దపల్లి గ్రామానికి చెందిన రాములుగౌడ్ తన ఇంటి వద్ద అక్రమ మద్యాన్ని విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు పది బీరు బాటిళ్లు, ఐదు ఐబి క్వార్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాజ్యాంగం మార్చాలనే కేంద్రం నిర్ణయం సరికాదు




సమ్మిట్ సదస్సులో మాట్లాడుతున్న పద్మ

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 29 : రాజాగాన్ని మార్చాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోపనిపద్మ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత సమ్మిట్ జిల్లా సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ 76 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష, దాడులు, హత్యలు అత్యాచారాలకు గురవుతూనే ఉన్నారని, కేంద్రంలో పరిపాలన చేస్తున్న మతోన్మాద, మనువాద బీజేపీ ప్రభుత్వం నేటికీ దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం విమర్శించారు. దళిత సమ్మిట్‌లో భాగంగా కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్, ఏఐఏడబ్ల్యూయూ, బీకేఎంయూ సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల రక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుచేయాలని, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు అరికట్టి, దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ల సాధనకోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి ఇవ్వడానికి బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కులవివక్షతను పెంచుకొంటూ ప్రభుత్వరంగ సమస్యలను ప్రైవేట్‌పరం చేస్తూ విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలుచేయడం లేదని విమర్శించారు. సమావేశానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మీపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, హనుమంతు, శివకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారానికి బ్రహ్మరథం

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 29ః ఇంటింటి ప్రచారంలో ఓటరు బిఆర్‌ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. పట్టణంలోని 20 వ వార్డులో వార్డు కౌన్సిలర్ రమేశ్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం మారుతినగర్‌లోని ఆంజనేయ, సాయిబాబా దేవాలయాల్లో దర్శనం అనంతరం ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ప్రతిఇంటికి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందించి వివరించారు. గడపగడపకు తిరుగుతూ ప్రతిఒక్కరిని పలకరించుతూ బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి తెలుపుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు గత పదేండ్లలో అచ్చంపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. అదేవిధంగా శంకుస్థాపన చేసిన పనులను కూడా వచ్చే ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం అందిస్తే పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేస్తామన్నారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు పోల్‌లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుల సీరాం, బీఆర్‌ఎస్ నాయకులు లింగం యాదవ్, వీరాచారి కాసోజు, మర్రిపల్లి అనిల్ యాదవ్, వెంకటయ్య, గోపాల్, సుధాకర్ కర్నాటి, యాదగిరి, శంకర్‌చారి, చరణ్ చారి యువ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**LAND FOR SALE**

★ C.C. కుంట మండలం, లాల్‌కోట మరియు నెల్లికొండి మధ్యలో నెల్లికొండి శివార్, 100 ft BT Road (Bus Road) కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : 9440075532.

NT-MBNR

**WANTED**

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.

NT-320424-All

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794